


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 1 డిసెంబర్ 2025 పేజీలు 9


## డిసెంబర్ 10న ఢిల్లీలో..

# బీసీల జాతీయ సెమినార్

- రాజ్యాంగం ప్రకారం బీసీలకు వాటా ఇవ్వాలి
- హక్కుల సాధనకై ప్రధానిని కలుస్తాం
- హైకోర్టు, సుప్రీంకోర్టులలో తీర్పులు బీసీలకు వ్యతిరేకంగా వస్తున్నవి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వచ్చే నెల డిసెంబర్ 10న ఢిల్లీలో బీసీల జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. ఈ సెమినార్ కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ,కర్ణాటక ,ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాల్గొంటారని అన్నారు. ప్రొఫెసర్లు , మేధావులు 8 మంది కేంద్ర మంత్రులు, 20 మంది వివిధ పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు ఆహ్వానితులుగా విచ్చేస్తారని సూచించారు. కేంద్రంలోని బిజెపి తొలిసారి జనగణలలో కుల గణన చేపడుతుందని అన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగలన డిమాండ్ ను కేంద్రం గౌరవించినట్లుగా పేర్కొన్నారు. కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ జనాభా ప్రకారం విద్య ,ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు, ఆశయాలకు, డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగ్గ విషయంగా కొనియాడారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ మూలంగా చెప్పారు. దేశంలో బీసీలు తిరుగుబాటు చేసే సమయం వచ్చేస్తుందని అన్నారు. ఐదు సంవత్సరముల కంటే ఎక్కువ సర్వీస్ చేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీల హక్కుల కోసం చిత్తశుద్ధి లేకుండా పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ అరుణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, రాజేందర్, అనంతయ్య ,మోడీ రాందేవ్, భీమ్రాజ్ ,లింగం యాదవ్, శివకుమార్ యాదవ్, అనురాధ, పద్మ, రాజీవ్గాడ్, సుప్రజ, నిఖిల్, గణేష్ యాదవ్, ఎం సతీష్ ,మొగిలి కృష్ణా తదితరులు పాల్గొన్నారు

## నేటి ఆలోచన

# రేపటి భవిష్యత్తుకు బాట

### ఎమ్మెల్యే కేపి వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : నేటి ఆలోచన రేపటి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, ఆ దిశగా ఉన్నత విద్యనందించే విద్యా సంస్థల్లో చేరితే ఆ లక్ష్యం నేరవేరే అవకాశం లభిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపి వివేకానంద అన్నారు. శనివారం సాయంత్రం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చింతల్ పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యా ర్థులు విద్యతో పాటు క్రీడలు, ఎక్స్ట్రా కరిక్యులం యాక్టివిటీ లను కలిగి ఉండాలన్నారు. మిగతా 2లో

# అభివృద్ధి పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చండీశ్వరీ కాలనీలో సీ.సీ. రోడ్, భూగర్భ డ్రైయినేజీ పనులను ఆదివారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చండీశ్వరీ కాలనీలో రూ.5 లక్షలతో పనులు చేపట్టినట్లుగా తెలిపారు. అనంతరం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, పరిష్కారమయ్యే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బిక్షం, వినోద్ కుమార్ అశోక్, జంగారెడ్డి, చంద్రారెడ్డి, రమేష్ బాబు, సత్తయ్య నాగేశ్వరరావు, గోపి, బిజెపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డులేని అక్రమ నిర్మాణాలు..!





- హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో జోరుగా షెడ్ల నిర్మాణాలు
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు
- ఆమ్యామ్యాలతోనే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు
- ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, నాగోల్, మన్సూరా బాద్ డివిజన్లు అక్రమ షెడ్ల నిర్మాణాలకు అడ్డాలుగా మారాయి. నిత్యం వేలాదిగా వెలస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులకు స్థానికులు చెబుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుం టున్నారని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు అక్రమ నిర్మా ణాల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మిగతా 2లో

# ఆకట్టుకున్న ఆకాశవాణి ఆధ్వర్యంలో సంగీత సమ్మేళనం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : ఆకాశవాణి ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా నిర్వహించే సంగీత సమ్మేళనంలో భాగంగా హైద్రాబాద్ ఆకాశవాణి కేంద్రం ఆధ్వర్యంలో సంగీత సమ్మేళనం తెలుగు విశ్వవిద్యాలయంలో ఎన్ టి ఆర్ కళా మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ గీత రచయిత రామ జోగయ్య శాస్త్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ సంగీతానికి లలిత సంగీతానికి ప్రాచుర్యం ఆకాశవాణి ద్వారా కలిగిందన్నారు. ఇప్పటికీ సంప్రదాయానికి ప్రాధాన్యత ఇవ్వడం హర్ష దాయకమన్నారు. ఆకాశవాణి కార్యక్రమ నిర్వహణ అధికారి రమేష్ సుంకరి స్వాగతం పలుకుతూ.. భారతీయ సంగీత సంప్రదాయ వేడుకలు ఢిల్లీ లో ప్రసార భారతి చైర్మన్ నవనీత్ సైగల్ నవంబర్ నెల 2వ తేదీ ప్రారంభించారని తెలిపారు . రాష్ట్రాల వారి గా సంగీతోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ భనోత్ హరి సింగ్ మాట్లాడుతూ.. ఎందరో ఆకాశవాణి ద్వారానే సంగీత రంగంలో లబ్ద ప్రతిష్ట పొందారని చెప్పారు . ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి దూర దర్శన్ ఛానెల్ నుంచి జనవరి మాసం లో ప్రసారం అవుతుందని తెలిపారు. అనంతరం కర్ణాటక సంగీత కళా కారుడు డివి మోహన్ కృష్ణ శ్రావ్య గళంలో త్యాగరాజ మంగళంపల్లి బాల మురళీ కృష్ణ అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. వయోలిన్




పై అర్. దినకర్ మృదంగం పై ఎల్లా వెంకటేశ్వర రావు కెంజీర పై శ్యామ్ సహకారం అందించారు. జానపద సంగీత కార్యక్రమంలో డాక్టర్ పత్రి కుమార స్వామి, డాక్టర్ అరుణ సుబ్బారావు గీతలు ఆలపించారు వేణువుపై రవి, శంకర్ కీ బోర్డు పై గురు ప్రసాద్ డోలకుపై మోహన్ వాయిద్య సహకారం అందించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలి-రాజేష్ బాలస్వామి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గ్రామీణ ప్రాంతాల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యంఅయి, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నవ భారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్ బాలస్వామి కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేష్ బాలస్వామి మాట్లా డుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థుల ప్రచారాలకు సన్నాహాలు ప్రారంభం అయ్యావని,గ్రామీణ సమస్యలపై అవగాహన ఉండి అధికార పార్టీతో కొట్లాడైనా సరే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసే ధైర్యం ఉన్న వ్యక్తిని నాయకుడిగా ఎన్నికోవాలన్నారు. డబ్బులు ఇచ్చి ఓట్లను కొనే నాయకుడు గ్రామ సమస్యలను పట్టించుకోడని,రాజకీయాలకోసం గ్రామంలో ఒకరినొకరు శత్రువులుగా మారవద్దన్నారు. రాజకీయాలకోసం తొత్తులుగామారి గ్రామంలో ఐకమత్యంగా ఉండే వాతావరణాన్ని చెడగొట్టే నాయకులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధికోసం కచ్చితమైన ప్రణాళికలు చేసి,ఐదు సంవత్సరాల్లో ఏవిధంగా అభివృద్ధి చేస్తారో,ఓట్లను అడిగే అభ్యర్థులను ముందే నిలదీయాలన్నారు.

## డిజిటల్ అరెస్టుకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఓ 71 ఏళ్ళ వృద్ధుడిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తాము సి.బి.ఐ.పోలీసు అధికారినంటూ భయపెట్టి,బాధితుడినుంచి ఏకంగా రూ.1,92,50,070ల డబ్బులను వివిధ బ్యాంకులద్వారా నిందితులు తెలిపిన బ్యాంకుల్లో కేవలం వారం రోజుల్లో డబ్బులు జమచేసి నిండా మోసపోయిన బాధితుడు తమ పోలీసులను ఆశ్రయించడంతో,తమ పోలీసులు ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ముగ్గురు సైబర్ నేరగాళ్ళను అరెస్టు చేసినట్లు నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దారా కవిత తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... ఏ-1 సందీప్ (పరారీలో), కొత్తపేట్‌లోని ఎస్.ఆర్.ఎల్.కాలనీకి చెందిన ఏ-2 సందీప్,పాండు వినిత్‌రాజ్ (24),మహబూబ్‌నగర్ పట్టణం తిరుమలదేవ్‌గుట్ట ప్రాంతానికి చెందిన ఏ-3 జి.తిరుపతయ్య (40),మహబూబ్‌నగర్ నివాసి,మెహిదీపట్నంలోని లక్ష్మినగర్ కాలనీకి చెందిన ఏ-4 గౌని విశ్వనాథం (46)లుకల్సి ఓ గ్యాంగ్‌గా ఏర్పడి,అమాయకులను తాము సి.బి.ఐ. కార్యాలయంనుంచి



మాట్లాడుతున్నట్లు,మీరు డిజిటల్ అరెస్టు అయినట్లు బెదిరించి, ఓ 71 ఏళ్ళ వృద్ధుడిని ఈ నలుగురుకల్సి భయపెట్టి,ఏకంగా వివిధ బ్యాంక్ ఖాతాల్లో సుమారు రెండు కోట్లమేరకు డబ్బులు డిపాజిట్ చేయించుకుని,నిండా మోసగించిన ఘరానా మోసగాళ్ళను నగర సైబర్ క్రైమ్ పోలీసులు ఈకేసును ఎంతో ఛాకచక్యంగా స్వీకరించి, డిజిటల్ అరెస్టుకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు,పరారీలో ఉన్న మరో వ్యక్తికోసం తమ పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. డి. కవిత తెలిపారు. ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించిన వారిలో ఇన్‌స్పెక్టర్ కె.సతీష్‌రెడ్డి,ఎస్.ఐ. శ్రీకాంత్‌తోపాటు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడిగా మారోజు సోమాచారి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడిగా మారోజు సోమాచారి ఎన్నికయ్యారు. ఆదివారం బాలాజీనగర్‌లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు నిర్వహించగా అత్యదికంగా ఓట్లు మారోజు సోమాచారికి రావడంతో బీసీ ఐక్యవేదిక నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శనిగరం నర్సింహరజక, కోశాధికారిగా రేగోటి సురేష్‌నేత, ఉపాధ్యక్షులుగా మాజీ కార్పోరేటర్ గొడుగు వేణు, పల్లే కృష్ణగౌడ్, కే రాములు, మారోజు రమేష్‌బాబు, రాజుయాదవ్, నర్ర మహేష్, కర్నే సురేందర్, కార్యదర్శులుగా పాక దేవేందర్, వడ్డేర మల్లేష్, అశోక్‌యాదవ్, గాలయ్యచారి, కర్ణకంటి పుల్లయ్యచారి, కాసోజు ఆంజనేయులుచారి, కాసోజు యాకచారి, కాసోజు రమేష్‌చారి, సలహదారులుగా కారింగుల శంకర్‌గౌడ్, తాటికొండ శ్రీరాములుచారి, మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్, రంగుల శంకర్‌నేత, భాషవోని కొండల్‌ముదిరాజ్, కారింగుల రాజుగౌడ్, పిన్నోజు సుధాకర్‌చారి, సోమ నర్సింగారావు, లింగాల సురిబాబులు ఎన్నికయ్యారు.

## వెంకటేశ్వర కాలనీలో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా చేపట్టిన 600 డయా పైపులైన్ పనులను ఆదివారం మౌలాలి కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పైప్ లైన్ నిర్మాణం పూర్తి అయితే, వెంకటేశ్వర కాలనీతో పాటు దీన్ దయాల్ నగర్ లో కూడా డ్రైనేజీ, వరద నీటి ముంపు సమస్య లు శాశ్వతంగా పరిష్కారం అవుతా యన్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మల్లారెడ్డి, కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి ఆలోచన

# రేపటి భవిష్యత్తుకు బాట



**మొదటి పేజి తరువాయి :** ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాత, మాజీ కార్పొరేటర్, స్కూల్ చైర్మన్ కేఎం గౌరీష్, స్కూల్ డైరెక్టర్లు కూన విద్యాధర్, గిరిధర్, ప్రిన్సిపల్ ధనలక్ష్మి, సీనియర్ నాయకులు మధుకర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, రమ్మీ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డులేని అక్రమ నిర్మాణాలు..!




**మొదటి పేజి తరువాయి :** ఆ మూడు డివిజన్లలో అక్రమ నిర్మాణాలు..
హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఇన్‌ఫర్మేషన్ కాలనీ, డిఫెన్స్ కాలనీ, నాగోల్ డివిజన్ పరిధిలోని ఆర్టీవో ఆఫీస్ పక్కన మెయిన్ రోడ్డును ఆనుకుని అక్రమంగా షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా మన్సూరాబాద్ డివిజన్ అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా, కామినేని ఆస్పత్రి సమీపంలోని చిట్టిబాబు హోటల్ పక్కన జోరుగా షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలపై ఇప్పటికే జీహెచ్ ఎంసీ అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**తూతూ మంత్రంగా చర్యలు..** అక్రమ షెడ్ల నిర్మాణాలపై జీహెచ్ ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. వారు పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారుల వద్దకు విషయాన్ని తీసుకెళ్తామని చెబుతుండడంతో అధికారులు నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో నోటీసులు అందుకున్న అక్రమార్కులు రాత్రికి రాత్రే నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. పైగా నోటీసులు ఇచ్చిన అధికారులే నిర్మాణాలు రాత్రి సమయంలో పూర్తి చేసుకుని ప్రారంభించుకోవాలని సూచించడంతో వారు ఆమ్యామ్యాలకు అలవాటుపడి అక్రమార్కులకు వత్తాసుపలుకుతున్నారని కన్నెర్ర చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకుని అక్రమ షెడ్ల నిర్మాణాలపై, వత్తాసు పలుకుతున్న అధికారుల చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివా సానికి వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఫరూక్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు హమీద్, వెంకటేష్, షకీల్ లు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.
-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# హరే కృష్ణ రాధే రాధే నామస్మరణతో దద్దరిల్లిపోయిన దివాన్ దేవ్‌డి పరిసర బస్తీలు

## విశాల్ సంకీర్తన్ రథ్ యాత్రలో భారీగా తరలివచ్చిన భక్త జనులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ దివాన్ దేవ్‌డిలోని శ్రీ చైతన్య గోండియా మఠం ఆధ్వర్యంలో ఆదివారం విశాల్ సంకీర్తన్ రథ్ యాత్రలో జంట నగరంనుంచేగాక,దేశంలోని పలు రాష్ట్రాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి,సంకీర్తన్ యాత్రలో పాల్గొని భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ సంకీర్తన్ యాత్రలో ఢిల్లీనుంచి విచ్చేసిన అఖిల భారతీయ శ్రీచైతన్య గోండియా రాష్ట్రీయ అధ్యక్షులు స్వామి విష్ణు మహరాజ్,అస్సాం ప్రదేశ్ నుంచి విచ్చేసిన నిరిహ్ మహరాజ్,ఒడిస్సా నుంచి స్వామి శుద్ధ అద్వైతి మహరాజ్,త్రిపురనుంచి శ్రీదేవ్ ప్రసాద్ బ్రహ్మచారి,స్తానిక మఠ్ ఇన్ ఛార్జీ స్వామి జితేంద్ర మహరాజ్‌జీలుకూడా పాల్గొని ప్రసంగించారు. ఈ విశాల్ సంకీర్తన్ యాత్రలో ప్రధాన ఆకర్షణగా శ్రీ భగవాన్ శ్రీచైతన్య మహాప్రభుజీ,భగవాన్ శ్రీరాధకృష్ణజీ,ఈ యాత్రను పూరీ జగన్నాథ్ రథయాత్ర మాదిరిగానే ఈ యాత్ర కొనసాగింది. ఈ సంకీర్తన్ యాత్ర దివాన్ దేవ్‌డి,ఫత్తర్‌ఘట్టీ, గుల్జార్‌హౌజ్,చార్‌కమాన్,మిట్టీకా షేర్, చేలాపూర్,ఘాన్సీబజార్, రికాబ్‌గంజ్, అగర్వాల్ కాలేజీ,పత్తర్ ఘట్టీగుండా తిరిగి దివాన్ దేవ్‌డికి చేరుకుంది. ఈ యాత్ర కార్యక్రమంలో శ్రీరాం ప్రకాష్‌జీ,శ్రీవిష్ణు గోపాల్ ప్రభుజీ, శ్రీహరిపద్ ప్రభు,శ్రీమతి కిరణ్ మాతాజీ, శ్రీరాజేష్‌జీ, శ్రీప్రదీప్‌జీ, శ్రీఆనంద్‌జీ, శ్రీరామ్ ప్రసాద్‌జీతోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డీ తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల రఘు మా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్

# చార్టెడ్ అకౌంటెంట్లు దేశ ఆర్థిక పురోగతికి కీలకం



ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఛార్టెడ్ అకౌంటెంట్లు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఆర్థిక సేవలు అందిస్తూ జాతీయ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు చరణ్ జ్యోత్ సింగ్ నందా అన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లి పరిసర ప్రాంతంలో ఒక ఎకరా స్థలంలో ఐసీఏఐ హైదరాబాద్ శాఖ నూతన భవన నిర్మాణానికి మంగళవారం సంస్థ అధ్యక్షుడు చరణ్ జ్యోత్ సింగ్ నందా, వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్‌లతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఛార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర అనివార్యమని చెప్పారు. దేశ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా వృత్తిపరమైన సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రస్తుతం సుమారు పదిహేనువేల మంది సభ్యులు, 32 వేల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆరు అంతస్తుల ఆధునిక భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. భారతదేశంలో ఐసీఏఐకి ఐదు ప్రాంతీయ కేంద్రాలు, 186 శాఖలు ఉన్నాయని తెలిపారు. స్వంత భవనం కలిగిన మొట్టమొదటి సంస్థలలో హైదరాబాద్ శాఖ ప్రత్యేక గుర్తింపు పొందుతుందని పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఐసీఏఐ తన వంతు కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కేంద్ర మండలి సభ్యులు, హైదరాబాద్ శాఖ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇదిగో మీరు అందించిన సమాచారంతో చిన్నగా, స్పష్టంగా, వార్తా శైలిలో సిద్ధం చేసిన న్యూస్ ఆర్టికల్

## ధరణి వల్ల దగాకోరుల హవా న్యాయం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి.



సోమాజీగూడ/మేజర్ న్యూస్:గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా తమ భూములపై అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, మహేశ్వరం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నాయి. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితులు నరేష్, హరికృష్ణ, శ్రీరాములు, శాంతమ్మ, మహేందర్‌తో పాటు న్యాయవాది అరుణ్ కుమార్ పాల్గొన్నారు.వారి వివరాల ప్రకారం, తమ తాత ఎల్లయ్య పేరిట సర్వే నెంబర్లు 371, 372, 373ల్లో మొత్తం 52 ఎకరాల భూమి తాత%-%ముత్తాతల కాలం నుంచి తమ ఆధీనంలో ఉందని చెప్పారు. అయితే, ఆ భూమిని ధరణి పోర్టల్‌లో చేర్చకపోవడంతో పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు భూమిపై కబ్జా యత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు%-%రెవెన్యూ సిబ్బంది కూడా అక్రమార్కులకు అండగా నిలుస్తూ, తమపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికే ఆ సంస్థలు వెంచర్లు ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టడానికి ప్రయత్నిస్తుండగా, అలాంటి ప్లాట్లు కొనుగోలు చేసే వినియోగదారులు డబ్బులు కోల్పోయే ప్రమాదం, న్యాయపరమైన సంక్లిష్టతలు ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.తిమ్మాపూర్‌లో జరుగుతున్న అక్రమ భూవ్యవహారాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, పెద్ద సంస్థల ఆగడాలను అరికట్టి, నిర్దోషి కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

## మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో క్వాల్‌కామ్ క్యూకేర్స్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ దశాబ్ది ఉత్సవాలు






నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీవీఆర్ఐటీ హైదరాబాద్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల క్వాల్‌కామ్ క్యూకేర్స్ మెంటర్‌షిప్ ప్రోగ్రామ్ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకకు చైర్మన్ కె.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవి చంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునీత, ప్లేస్‌మెంట్స్ డైరెక్టర్ సతీశ్ చంద్రలు హాజరయ్యారు. క్వాల్‌కామ్ నుండి సుధీర్ కుమార్, నితిన్ శర్మ ప్రధాన అతిథులుగా విచ్చేసి విద్యార్థులతో తమ అనుభవాలు పంచుకున్నారు. డీన్ అకాడెమిక్స్ డా. జె. నాగ విష్ణు వర్ధన్ గత పది సంవత్సరాలుగా క్వాల్‌కామ్‌తో కలిసి కళాశాల సాగించిన విజయం%-%సాధనల ప్రయాణంపై సమగ్ర నివేదికను సమర్పించారు. మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న అలుమ్ని, ప్రస్తుత విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఈ కార్యక్రమం తమ వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదపడిందని, సాంకేతిక నైపుణ్యాల్లో నైపుణ్యం, విశ్వాసం, పోటీల్లో పాల్గొనే అవకాశం, కెరీర్ పురోగతికి అందించిన మార్గదర్శకత ఎంత ముఖ్యమో వివరించారు. భవిష్యత్తులో బీవీఆర్ఐటీ%-%క్వాల్‌కామ్ భాగస్వామ్యం మరింత బలపడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాశాలు, ఆవిష్కరణలు, శిక్షణా వేదికలను అందిస్తుందని వారు ఆకాంక్షించారు.



**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: RAJENDRANAGAR**
**O.S. NO. 637 OF 2025**

**Between:**
Mohammed Rafiuddin Faruqhi & Others.
**...Plaintiffs**
**And**
MRO/Tahsildar & Anr.
**...Defendants**

**To,**
**All Concerned**

Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of deceased Late. Abida Faruqhi, any person having any right, claim, title interest of any nature whatsoever may appear in the court in person or by pleader duly instructed on **15-12-2025 at 10:30 A.M.** to answer the claim. Take notice that in default of appearance on that day, the case will be heard and determined in absence.

**//By Order of the Court//**
**MARVAN BABAR**
ADVOCATE
8-13-69/D51, Raghvendra Colony
Rajendranagar,
Ranga Reddy Dist-52
**Cell: +91 8019945231.**
Email: marvanali23@gmail.com

సూర్య
www.suryaa.com
సోమవారం
1 డిసెంబర్ 2025

# ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్ లోని శ్రీ వినాయక వీరభద్ర స్వామి దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ వినాయక వీరభద్రేశ్వర స్వామి, నంది, మూషిక శిఖర ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రతిష్టాపన మహోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దైవస్మరణ ద్వారా చేపట్టే ప్రతీ పని వేగవంతంగా పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ముంతాజ్, జగద్గిరిగుట్ట శ్రీ వీరశైవ లింగాయత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్, దేవాలయ చైర్మన్ శంకర్, ప్రధాన కార్యదర్శి వీరేశం, సభ్యులు జగదీశ్వర్, రాచన్న, నాగేంద్రప్ప, శివ కుమార్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ ఘన విజయంతో కాంగ్రెస్‌లో నూతనోత్సాహం

- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గ్రేటర్‌పై కాంగ్రెస్ జెండా ఎగుర వేద్దాం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు
- ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు అభినందనల పరంపర





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టిన ఘన విజయంతో పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తుందని, ఇదే స్ఫూ ర్తితో కొత్త ఏడాది జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సమష్టిగా పని చేసి గ్రేటర్ పై కాంగ్రె స్ జెండా ఎగర వేద్దామని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మె ల్యే నవీన్ యాదవ్ కొంపల్లి నివాసానికి రాగా ఆయన కు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరా వుతో పాటుగా మల్కాజిగిరికి చెందిన పలు వురు కాంగ్రెస్ నాయకులు, పూలబొకేలు, శాలువాలతో ఘనంగా స్వాగతించి అభినం దనలు తెలిపారు. వీరిలో మల్కాజిగిరి 140 డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ , ఎస్సీ సెల్ చైర్మన్ సనాది శంకర్, సీని యర్ నాయకులు చిందం శ్రీనివాస్, సందీప్ గౌడ్, మౌలాలి డివిజన్ సీనియర్ నాయకు రాలు షేక్ జాన్ బీ, మల్కాజిగిరి డివిజన్ సీనియర్ నాయకులు మోర శ్రీకాంత్ ముది రాజ్, పార్థ సారథి, శ్రీశైలం ముదిరాజ్, ఆజమ్, మల్లేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ వసంత్ విహార్ కాలనీలో దాదాపు 35 లక్షల రూపాయల నూతనంగా నిర్మించిన రెండు సీసీ రోడ్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ బాబు, ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేణు, సభ్యులు మానస్, శ్రీధర్, అరుణ్, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కుంట వేణు, శ్రీకాంత్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రుల వద్ద అన్నదానం చేస్తున్న అయ్యప్ప ధర్మశాస్త్ర సేవా సమితి ప్రతినిధులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి ఆధ్వర్యంలో ఆస్పత్రి ప్రాంగణంలో రోగి సహాయకులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నగరం నలుమూలలతో పాటు తెలంగాణ జిల్లాలకు చెందిన నిరుపేద రోగి సహాయకులు, అన్నార్తులు, అభాగ్యులకు శబరిగిరీశుని ఆశీస్సులతో అన్నదానం చేయడం తమవంతు కర్తవ్యంగా భావిస్తున్నామని, దశాబ్దకాలంగా అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చింతల్ అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుల్లారావు, కోశాధికారి కేవీ రాజేంద్ర ప్రసాదరావు, ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, మహేష్, వెంకట సుబ్బారావు, సాయి భార్గవి, రాణి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతో పాటు మార్షల్ ఆర్ట్ నేర్చుకోవాలి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తైక్వాండో సాయిరక్ష అకాడమీ, ఎన్,స్వామి,ఆధ్వర్యంలో, బెల్ట్ గ్రేడింగ్ కలర్ బెల్ట్ టెస్టులో ఉత్తీర్ణులైన క్రీడాకా రులకు సర్టిఫికెట్ల మెడల్స్ ప్రధానోత్సవ కార్యక్ర మంనిర్వహించారు. ఈ సందర్భంగా ము ఖ్య అతిథిగా గ్రాండ్ మాస్టర్లు, కొండ సహదేవ్ , ఎగ్జామినేర్ సంజయ్ హైదరాబాద్ అధ్యక్షులు,బి, కృష్ణ,100,మంది క్రీడాకా రులకు సర్టిఫికెట్లు, బెల్టులు, మెడల్స్ పంపి ణీ చేసి అధ్యక్షులు,స్వామి , మాట్లాడారు. తైక్వాండో క్రీడ లు ఆ త్మస్థైర్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. వి ద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉం టుందని, విద్యా, ఉద్యోగ, రంగాలలో రిజర్వే షన్లు సైతం ఉటాయని పేర్కొన్నారు., సీనియర్ కోచ్లు లక్ష్మినారాయణ, రాకేష్ కుమార్, జయేంద్ర,, వైష్ణవి, సాకేత్, అమృత, పరిణిక, రాయల్ సుకన్య, డాన్ సునీత,పాల్గొన్నారు.

# ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి 'మన్ కీ బాత్' వీక్షణం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ 128 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ తో కలిసి మల్కాజిగిరికి చెందిన బీజేపీ నాయకులు వీక్షించారు.మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ రాందాసు ధనరాజ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమా రి మాట్లాడుతూ, ఆత్మ నిర్బర్ భారత్ నినా దంతో అన్ని రంగా ల్లో భారతదేశ అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు మన దేశీయ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతుందంటే నరేంద్ర మోదీజీ ఉక్కు సంకల్ప బలమన్నారు. అందుకే ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహి స్తున్న మన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్ర మోదీ అన్ని రంగాల్లో ఉన్న ప్రతిభావంతు లను, నిష్ణాతులను దేశానికి పరిచయం చేస్తున్నారని వారు తెలిపారు.

# బేకర్స్ ఫన్‌లో సందడిగా కేక్ మిక్సింగ్,

## ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు.. పెద్దలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: త్వరలో రాబోతున్న ప్రీ క్రిస్మస్, క్రిస్మస్, కొత్త సంవత్స రాలకు ఇప్పటినుంచే రంగం సిద్ధమవుతోంది. నగరంలోని తెల్లాపూర్‌లో గల బేకర్స్ ఫన్‌లో కేక్ మిక్సింగ్ సందడి మొదలైంది. చుట్టుప క్కల ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది వరకు పిల్లలు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి ఎంతో ఉత్సాహంగా కేక్ మిక్సింగ్‌లో పాల్గొన్నారు. ఒకప్పుడు పాశ్చాత్య దేశాలకే పరిమితమైన ఈ కేక్ మిక్సింగ్ ఈవెంట్.. ఇటీవలి కాలంలో మన నగరంలోనూ పెద్దపెద్ద హెూటళ్లలో నిర్వహిస్తున్నారు. తెల్లాపూర్‌లోని బేకర్స్ ఫన్ యాజమాన్యం ఈసారి వినూత్నంగా కస్టమర్లతోనే ఈ కేక్ మిక్సింగ్ చేయించారు. జీడిపప్పులు,బాదం పప్పులు , కిస్మిస్‌లు, డ్రైడ్ కివీ.. ఇంకా అనేక రకాల డ్రైఫ్రూట్స్ అన్నింటినీ తీసుకుని, వాటిని బేకర్స్ ఫన్ వారి ప్రత్యేకమైన సిరప్‌తో బాగా కలిపారు. దానికితోడు పలు రకాల రంగులతో ఉండే చెర్రీస్ తీసుకుని.. వాటితో బేకర్స్ ఫన్ లోగోను కూడా రూపొందించారు. ఈ సిరప్‌లో వీటన్నింటినీ దాదాపు నెల రోజుల పాటు నానబెడతారు. తర్వాత తయారుచేసే రిచ్ ప్లమ్ కేక్‌లో వీటిని కలిపి బేక్ చేస్తారు. అసలు తాము ఈ కొత్త సంవత్సర, క్రిస్మస్ కేకులు ఎలా తయారుచేస్తామన్న విధానాన్ని కస్టమర్లకు కూడా తెలియజేయడం, వారిని కూడా ఈ యాక్టివిటీలో భాగస్వాములను చేయడం కోసమే కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు కంపెనీ డైరెక్టర్ శ్రీమతి హారిక తెలిపారు. ఈ సందర్భంగా వచ్చిన కస్టమర్లందరితో కొన్ని సరదా కార్యక్రమాలు నిర్వహించి, అందరికీ బహుమతులు కూడా పంచారు.

# సకాలంలో పన్నులు కడుతూ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రజలు

## 15 లక్షల నిధులతో చేపట్టిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి





కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : ప్రజలు కడుతున్న పన్నులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లింగోజిగూడ డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్‌లోని జ్యోతి క్లబ్ పక్కన నిర్మించిన ఓపెన్ జిమ్ ను కాలనీ సభ్యులు, స్కూల్ విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు చెత్తతో నిండిపోయి, టాయిలెట్ స్థలంలా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఈ ఖాళీ ప్రదేశాన్ని, ప్రజల విజ్ఞప్తి మేరకు అభివృద్ధి దిశగా మార్చినట్లు పేర్కొన్నారు. మొదట స్కూల్ విద్యార్థులతో గోడలపై పెయింటింగ్ చేయించడం, తర్వాత అధికారులతో కలిసి రోడ్డు పనులు, వాటర్ రిసోర్సెస్ విభాగంతో క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.

ప్రజల సమస్యను గుర్తించి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ ని అక్కడికి ఆహ్వానించి పరిస్థితిని వివరించగా, ఓపెన్ జిమ్ ప్రతిపాదన వెంటనే ఆమోదం పొంది, పనులు పూర్తయ్యాయని తెలిపారు.

ఈ ఓపెన్ జిమ్ రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించబడింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు, ఫిట్నెస్‌కు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కష్టంతో, నిబద్ధతతో ప్రతిరోజూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న సానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలనీ సభ్యులను ఉద్దేశించి ఎవరూ రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకుంటే కాలనీ ఆదర్శంగా మారుతుందని సూచించారు.

కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ప్రతి కాలనీకి అభివృద్ధి పనులు తీసుకువస్తు అడగకుండానే అవసరాలను గుర్తించి పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేశ్వర్ కాలనీ, కుమార్ గల్లీ, త్రిమూర్తి కాలనీ, బాలాజీ కాలనీ, గణేష్ నగర్, బృందావన్ కాలనీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఉచిత వైద్య శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆదివారం ఆనంద్ బాగ్ కమ్యూనిటీ హాల్ లో మెడికవర్ హాస్పిటల్, సన్ డెంటల్ కేర్ వారి సౌజన్యంతో నిర్వహిం చిన మెడికల్ క్యాంప్ ను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని కోరారు. ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించ వచ్చు అన్నారు. డిసెంబర్ 25న మాజీ ప్రధాని, భారతరత్న వాజ్ పేయి జయంతి సందర్భంగా రక్త పరీక్ష శిబిరం నిర్వహించనున్నామని, త్వరలోనే ఆ వివరాలు చెబుతానన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి దంత, ఈఎన్ టీ, ఈసిజి, కంటి, ఆర్థోపెడిక్, రక్త పరీక్షలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, శాస్త్రీ, నాగేశ్వర్ రావు, మాగంటి శ్రీనివాస్, అడ్వకేట్, శ్యామ్, భాస్కర్ రావు, సునీత, నందుయాదవ్, పవన్, రవి,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజకీయ యుద్ధ భేరి !!- డిసెంబర్‌లో బీసీల చలో ఢిల్లీ : జాజుల



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీసీ రాజకీయ యుద్ధ భేరి - సభ ధర్నా చౌక్( ఇందిరా పార్క్) వద్ద జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. కుందారం గణేశా చారి సభకు అధ్యక్షత వహించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్( బీ సీ జే ఏ సీ చైర్మన్)

మాట్లాడుతూ బీసీ ఉద్యమ కార్యా చరణ ప్రకటించారు. ఇది బీసీ ల రాజకీయ యుద్ధ భేరి అన్నారు. అన్ని జిల్లాల నుండి వచ్చిన బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులను ఆయన అభినందించారు. అనుబంధ సంఘాల నేతలను అభినందించారు. బీసీ ల రాష్ట్ర బంద్ ను విజయవంతం చేసామన్నారు. ఉద్యమస్ఫూర్తి బీసీ ల దండ యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఇది బీసీ శకం అన్నాయు 65 శాతం బీసీ లు ఉన్నారని దళితులు మైనార్టీలను కలుపుకుంటే 90 శాతం ఉన్నామన్నారు. ఇక అగ్రకులాల ఆధిపత్యం సాగదని అన్నారు. తాము అగ్రకులాలకు వ్యతిరేకం కాదని మరి అగ్రకులాలు బీసీ లకు ఎందుకు వ్యతిరేకంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉండాలని అన్నారు. తెలంగాణ లో బహుజన రాజ్యం రావాలాన్నారు. పార్టీలకు అతీతంగా బీసీ లు ఏకం కావాలన్నారు. కాంగ్రెస్ బీజేపీ లను భూస్థాపితం చేస్తామన్నారు. డిసెంబర్ 8-9 న చలో ఢిల్లీ కార్య క్రమానికి పిలుపు నిచ్చారు. బీసీ ల బస్ యాత్ర చేస్తామన్నారు. ఫిబ్రవరి లో హైదరాబాద్ ను బీసీ లచే ముట్టడిస్తామన్నారు. 23కూ డా కాకుండా 17 శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వడం దారుణమన్నారు. మాజీ మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మెజార్టీ సామాజిక వర్గాలే రాజ్యాధికారం ప్రపంచమంతా కొనసాగుతుంటే మన దేశంలో మాత్రం రివర్స్ లో ఉన్నామన్నారు. మైనార్టీ అగ్ర కులాలే మన దగ్గర రాజ్యాధికారం సాగిస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ ఆదాయాన్ని గ్రామాల అభివృద్ధికి కెటాయించాలని కోరారు. సుప్రీంకోర్టు లో బీసీ జడ్జీ లేకపోవడం బాధాకరమని అన్నారు. అధికార పార్టీలోని బీసీ నేతలు కాంగ్రెస్ బీజేపీ ల నుండి బైరికి రావాలని అన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనా చారి మాట్లాడుతూ బీసీ ల ధర్మ పోరాటంగా ఈ సభ ఉందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ బీసీ లకు ద్రోహం చేస్తూనే ఉందని అన్నారు. గ్రామాలను దత్తత తీసుకును బీసీ భావ జాల వ్యాప్తి చేయాలని అన్నారు. బీ సీ లు రాజ్యాధికారం సాధించాలని ఓట్లకే పరిమితం కావద్దని బీసీ లు చైతన్యమ్ కావాలన్నారు.. శక్తి గా ఎదగాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో బీ సీ పోరు సాగాలని సిరికొండ కోరారు. వ్యూహాత్మకంగా బీ సీ లు ఉద్యమించాలన్నారు.

గుజ్జ కృష్ణ మణి మంజరి ఎర్ర సత్య నారాయణ శేఖర్ సగర చెన్నయ్య ( మాల మహానాడు) విక్రమ్ శ్యాం కుర్మా తదితర బీసీ నేతలు పాల్గొన్నారు. కౌలే జగన్నాదం పాల్గొన్నారు.

# ప్రజా బాటలో సమస్యలు పరిష్కారం

## అల్లాపూర్ డివిజన్‌లో బండి రమేష్ పాదయాత్ర





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సిఎం రేవంత్‌రెడ్డి ఆశిస్సులతో అల్లాపూర్ డివిజన్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ప్రజా బాటలో భాగంగా బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రీనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి సొంత ఆస్తులు పెంచుకున్నారని ఈ సందర్భంగా బండి రమేష్ విమర్శించారు. ఏ సమస్య ఉన్నా తనకు చెబితే వెంటనే పరిష్కరిస్తానని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు. తమ కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకున్న బండి రమేష్‌కు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ ప్రసిడెంట్ మొయినుద్దీన్, డివిజన్ సీనియర్ నాయకులు దేవరించి మస్తాన్ రెడ్డి, సి. సుంకన్న, విఠల్‌రెడ్డి, జమీర్, నరసింహా యాదవ్, కనకయ్య ముదిరాజ్, గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణారావు, చైర్మన్ లక్ష్మన్ గుప్తా, శివ చౌదరి, సతీష్‌రెడ్డి, పవన్ కుమార్, అనిల్, అబ్దుల్లా, ప్రకాష్ ముదిరాజ్, సాయి తులసి, శివ, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అల్పాహారం అందజేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, ఇతర సెలబ్రేషన్స్ సందర్భంగా సమాజ హితం కోరుతు అనాథలు, వృద్ధులకు తమ వంతు సహకారం అందించి వారి మధ్య వేడుకలు నిర్వహించుకోవడం ద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు వైస్ ప్రసిడెంట్ నరోత్తమ కుమార్, సెక్రటరీ సచిన్ అగర్వాల్ తెలిపారు. రాజశేఖర్ సౌజన్యల కూతురు నితిక్ష పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో రెండు వందల మంది అనాథ పిల్లలకు అల్పాహారం అందజేశారు. సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి అమవాస్య రోజుతో పాటు ప్రత్యేక సందర్భాలలో అనాథలు, వికలాంగులు, వృద్ధులకు అన్నదానాలు, అల్పాహారం అందజేత, దుప్పట్లు పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ ప్రసిడెంట్ నరోత్తమ్‌కుమార్, సెక్రటరీ సచిన్ అగర్వాల్, మనోజ్ గుప్తా, కుష్‌అగర్వాల్, సిద్దార్ధ్ పల్చుమ్, సునిల్, సురేష్, కుషాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# గుండె సమీపానికి వెళ్లిన రక్తం గడ్డ!

● 30 ఏళ్ల కన్నడ యువకుడి ప్రాణాలు కాపాడిన ఆస్టర్ ప్రైమ్ వైద్యులు, ● వైద్యులపై నమ్మకంతోనే ఇంతదూరం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విపరీతమైన కడుపునొప్పి, మూడు రోజులుగా రెండు కాళ్లు విపరీతమైన నొప్పులు, ఊపిరి అందని పరిస్థితిలో 30 ఏళ్ల కన్నడ యువకుడిని అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వెంటనే అతడికి తగిన వైద్యపరీక్షలు చేస్తే.. రక్తం గడ్డకట్టి, అది అత్యంత ప్రమాదకరంగా శరీరంలోని భాగాల నుంచి గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే ప్రధాన రక్తనాళంలోకి చేరిందని తేలింది. ఇది మరికొద్ది దూరం ప్రయాణించి ఉంటే, రోగి ప్రాణాలకే ముప్పు కలిగేది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ రంగనాథం పైడి తెలిపారు. గుట్కా బాగా తినే అలవాటున్న ఆ యువకుడి పరిస్థితిని క్షుణ్నంగా పరీక్షించాం. అతడి రెండు తొడలూ బాగా గట్టిగా అయిపోయాయి. దానికితోడు ఇతర సమస్యలు కూడా ఉన్నాయి. కారణం ఏంటా అని చూస్తే బైలేటరల్ పల్మనరీ ఎంబోలిజం (పీఈ) అని తేలింది. దానికితోడు రక్తం గడ్డకట్టి ఆ రక్తంగడ్డ గుండెవరకు వెళ్లింది. ఈ పరిస్థితి ని చూడగానే పలు విభాగాలకు చెందిన వైద్యులు వెంటనే స్పందించాం. అతడికి పెనంబ్రా లైట్నింగ్‌ను ఉపయోగించి వెంటనే రక్తం గడ్డను తొలగించడంతో పాటు ఐవీసీ ఫిల్టర్ అమర్చాం. పల్మనరీ యాంజియోగ్రామ్ కూడా చేశాం. బాగా రిస్కు తో కూడుకున్న, అత్యంత సంక్లిష్టమైన ఈ చికిత్సను సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ రంగనాథం పైడి మార్గదర్శకత్వంలో వాస్కులర్ సర్జన్ డాక్టర్ గణేశ్వర రావు నిర్వహించారు. ఇందులో పలు విభాగాలకు చెందిన వైద్యనిపుణులు కూడా పాల్గొన్నారు. సమయానికి సరైన చికిత్స చేయడంతో అతడి యువకుడు క్రమంగా కోలుకున్నాడు. అతడి సమస్యలన్నీ సమసిపోయాయి." దీని గురించి డాక్టర్ గణేశ్వరరావు మాట్లాడుతూ, "ఇది చాలా సంక్లిష్టమైన కేసు. రక్తపుగడ్డలు చాలా ప్రమాదకరంగా గుండెకు అత్యంత సమీపానికి వెళ్లిపోయాయి. సరైన రోగనిర్ధారణ, అన్ని విభాగాల వైద్యుల సమిష్టి కృషి, అత్యాధునిక వాస్కులర్ ఇంటర్వెన్షన్ పరికరాలు ఉండడమే అతడిని మృత్యుముఖం లోంచి బయటకు తీసుకొచ్చింది" అన్నారు. ఈ కేసు గురించి డాక్టర్ రంగనాథం పైడి మాట్లాడుతూ,"ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఇలాంటి సంక్లిష్టమైన కేసులకు అన్ని విభాగాల సమన్వయంతో వైద్యం చేయాలని మేం బలం గా నమ్ముతాం. సమస్య ఏంటన్నది త్వరగా గుర్తించడం తో పాటు వివిధ విభాగాల మధ్య సరైన సమన్వయం కుదుర్చుకోవడం ఇలాంటి అత్యవసర కేసుల చికిత్సలో చాలా ముఖ్యం. అది సరిగ్గ చేయడం వల్లనే ఇతడి ప్రాణాలు కాపాడగలిగాం. ఈ యువకుడి ని ఎక్కడో కర్ణాటకలోని కలబురిగి సమీపంలో ఉన్న ఒక గ్రామం నుంచి.. అంటే ఏకంగా 230 కిలోమీటర్ల దూరం నుంచి ఇక్కడకు తీసుకొచ్చారు. గతంలో నేను చికిత్స చేసిన ఒక న్యాయవాది ఇతడిని పంపారు. రోగులకు వైద్యుల మీద ఉండే నమ్మకం ఇలాంటి కేసుల్లో చాలా కీలకపాత్ర పోషిస్తుంది. అందుకే ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చాలా దూరం నుంచి వివిధ రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తుంటారు. ముఖ్యంగా కర్ణాటక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇలాంటి కేసులు వస్తాయి. వీటిని నయం చేస్తామన్న నమ్మకం ఉండడం వల్లే వాళ్లంతా వస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా అత్యాధునిక వైద్యం అందించడం ద్వారా రోగుల ప్రాణాలకు అత్యంత విలువ ఇచ్చే విషయంలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నిబద్ధతకు ఈ కేసు మరో నిదర్శనం. అత్యంత నైపుణ్యం ఉన్న సీనియర్ వైద్యులు, అత్యాధునిక టెక్నాలజీతో... సంక్లిష్టమైన, అత్యంత రిస్కుతో కూడుకున్న వాస్కులర్, న్యూరాలజికల్ ఎమర్జెన్సీ కేసులకు కూడా పూర్తి కచ్చితత్వంతో, విజయవంతంగా ఈ ఆస్పత్రి చికిత్సలు అందిస్తుంది.

## పార్టీ ఏదైనా బిసి అభ్యర్థులనే గెలిపించుకోవాలి

**బిసిల రాజకీయ యుద్ధభేరి సభలో కౌలె జగన్నాదం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఏదైనా సరే బిసి అభ్యర్థులను మాత్రమే గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. ఆదివారం ఇందిరాపార్కు వద్ద జరిగిన బిసిల రాజకీయ యుద్ధభేరి సభలో బిసిజెఏసి నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ కృష్ణ, కుందారం గణేష్ చారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారిలు పాల్గొన్న కార్యక్రమంలో జగన్నాదం పాల్గొని 42 బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నరసింహాచారి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీ పార్కులో ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటు

**ఎమ్మెల్యేకు, అధికారులకు పోగుల రాంబాబు కృతజ్ఞతలు**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి లోని వైదేహినగర్ నార్త్‌కా లనీ రోడ్ నెంబర్ 12 పార్కులో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతో ఓపెన్ జిమ్ పరికరాలను అసోసియేషన్ సభ్యుల సమక్షంలో జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ వారి సిబ్బందితో ఏర్పాటు చేశారని కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు. ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయించిన శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, జోనల్ కమీషనర్, జిహెచ్ఎంసి అధికారులు, కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి వైదేహినగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా పోగుల రాంబాబు తెలియజేశారు.

## క్వాలిటీ మంత్ సందర్భంగా ఎన్ఎఫ్‌సి చీఫ్ ప్రేరణాత్మక ఉపన్యాసం : నిర్వహించిన మిధాని



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి :రక్షణ మంత్రిత్వ శాఖలోని రక్షణ ఉత్పత్తి విభాగం పరిధిలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని), క్వాలిటీ మంత్‌ను పురస్కరించుకుని న్యూక్లియర్ ఫ్యూయెల్ కంప్లెక్స్ ఛైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్ కపూర్ ప్రత్యేక అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసింది. ఆయన ఉద్యోగులతో నాణ్యతాభివృద్ధి, ఆధునిక విధానాలు, ఆధునిక తనిఖీ పద్ధతుల ప్రధాన అంశాలపై మాట్లాడారు. మిధాని సిఎండీ డాక్టర్ ఎస్.వి.ఎస్. నారాయణ మూర్తి, డైరెక్టర్ (ప్రొడక్షన్ %&% మార్కెటింగ్)పి.బాబు ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తన ఉపన్యాసంలో డాక్టర్ కపూర్, నాణ్యత తనిఖీలో అభివృద్ధి చెందిన సాంకేతికతలు, ఆటోమేషన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. డిజిటల్ సాధనాలు ఇ???టలిజెంట్ సిస్టమ్స్ పరిశ్రమల్లో ప్రెసిషన్, సామర్థ్యము, విశ్వసనీయతను గణనీయంగా పెంచగలవని ఆయన పేర్కొన్నారు. నాణ్యత యొక్క నాలుగు స్తంభాలు విధానాలు, పదార్థాలు, మానవవనరులు యంత్రాల గురించి వివరిస్తూ, ఇవి మిధాని పనిచేసే సంస్కృతి దాని లోగోలో ప్రతిఫలించే తత్త్వంతో ఎలా అనుసంధానమై ఉన్నాయో చెప్పారు. శాస్త్రీయ నాణ్యతా పద్ధతులను అవలంబించడం సంస్థ పనితీరును మరింత బలోపేతం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిఎండీ డాక్టర్ నారాయణ మూర్తి, మిధాని యొక్క నాణ్యతావిశిష్టత పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రస్తావించారు. నాణ్యత అనేది కేవలం ఒక విధానం కాకుండా, ముడిసరుకు నుంచి తుది ఉత్పత్తి వరకు ప్రతి దశలో ప్రతిబింబించాల్సిన ఒక సంస్కృతి అని ఆయన అన్నారు. సాంకేతిక అభివృద్ధి, ప్రక్రియా క్రమశిక్షణ, సామర్థ్యవృద్ధి, జీరో డిఫెక్ట్%-%జీరో వేస్ట్ తయారీ మానసికత వైపు మిధాని చేస్తున్న నిరంతర కృషిని ఆయన పేర్కొన్నారు. స్వావలంబన, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల దిశగా మిధాని చేస్తున్న వ్యూహాత్మక పాత్రకు నాణ్యతే పునాది అని కూడా అన్నారు. తమ ప్రసంగాల్లో డైరెక్టర్ పి. బాబు జనరల్ మేనేజర్ ఎ. రవిచంద్రన్, మిధాని నాణ్యత, ఆవిష్కరణ జాతీయ సంస్థలతో వ్యూహాత్మక సహకారంపై ఉన్న గట్టి దృష్టిని హైలైట్ చేశారు. కార్యక్రమంలో మాజీ నాణ్యత విభాగాధిపతులు పి. ఎన్. మొహంతి, ఎస్. వి. ఎస్. రాంగా గోపాల ను నాణ్యతా సదుపాయాల అభివృద్ధికి, విభాగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సత్కరించారు.

## తృప్తితో జీవించడం ప్రశాంతతకు మార్గం

**శంభీపూర్ క్రిష్ణ**





దుండిగల్ మేజర్ న్యూస్ : నిత్య జీవితంలో ఉండే ఒత్తిడి, భయాలు, అనిశ్చితి వంటివాటి నుండి దైవ చింతన ఉపశమనం కలిగిస్తుందని, దేనిని అతిగా ఆశించకుండా, తృప్తితో జీవించడం ప్రశాంతతకు మార్గమని, దైవ చింతన దీనికి తోడ్పడుతుందని శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు సాయి యాదవ్, రాము గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, వార్డు ప్రెసిడెంట్ సుదర్శన్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వేణు గౌడ్, నాయకులు సత్యనారాయణ, లక్ష్మీ నారాయణ, నాగార్జున, శంకర్, సదానంద్, బాలరాజ్, యాదగిరి, సత్యనారాయణ, భిక్షపతి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**నవీన్ యాదవ్‌కు, మల్కాజిగిరి నేతల ఘన స్వాగతం**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ఆదివారం కొంపల్లి నివాసంల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను, మైనంపల్లి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారా నికి వచ్చి, తన గెలుపుకు సహకరించిన మైనంపల్లి సహన్మంతరావుకు, ప్రచారంలో పాలుపంచుకున్న మల్కాజిగిరి నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు, మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులను ఆయనకు పరిచయం చేశారు. నవీన్ యాదవ్ తో కలిసి పలువురు నాయకులు, మహిళ నాయకురాళ్లు శుభా కాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి వారు సెల్ఫీ ఫోటోలు దిగి సంబరపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, మౌలాలి 138 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వకీల్ సలీమ్, సీనియర్ నాయకులు హమీద్, వెంకటేష్, షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించండి

## బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రైస్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రైస్ మిల్లర్ల సమస్యలపై మాట్లాడారు.మొత్తం సీఎంఆర్ అప్పగించిన కూడా రాష్ట్రంలో దాదాపు 400 మందికి, వనపర్తి జిల్లాలో 36 మంది రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించకుండా సివిల్ సప్లయ్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.అప్పుడేమో కెపాసిటీకి మించి కేటాయింపులు చేశారని... ఆలస్యమైనా మొత్తం సీఎంఆర్ అప్పగించారని, సీఎంఆర్ ఇచ్చాక డీఫాల్ట్ ఎందుకో సివిల్ సప్లయ్ అధికారులు చెప్పాలన్నారు.సీఎంఆర్ ఇచ్చిన రెండేళ్ల తర్వాత 25 శాతం పెనాల్టీ.. 12 శాతం వడ్డీ ఏ లెక్కన కట్టమంటారని ప్రశ్నించారు.అప్పుడే పెనాల్టీ వేయక.. రెండేళ్లు ఆగి పెనాల్టీ వేయడమే గాక...దానిపై ఈరోజు వరకు వడ్డీ చెల్లించమనడం ఏంటో అర్థం కావడం లేదని వాపోయారు.సీఎంఆర్ ఇవ్వకపోతే డీఫాల్ట్ పెట్టాలి.. కానీ ఇచ్చాక పెట్టడం సరికాదన్నారు.ముందుగా ధాన్యం ఇస్తామని.. బ్యాంకు గ్యారంటీలు తీసుకుని తర్వాత అడ్డుచెప్పడంలో ఆంతర్యమేంటో...ఎవరి బొక్కసాలు నింపుకోవడానికి ధాన్యం ఇవ్వడం లేదో పౌరసరఫరాల శాఖ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా మిల్లర్లకు 2018 నుంచి మిల్లింగ్ చార్జెస్ ఇవ్వడం లేదని, ఒక్కో మిల్లరుకు దాదాపు 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు బకాయిలు ఉన్నదని, మరి వాటికి కూడా ప్రభుత్వం ఫెనాల్టీ, వడ్డీ కట్టిస్తుందా అని ప్రశ్నించారు. ఈ విషయమై సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గారిని కలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు బడేసాబ్, నీలం వెంకటేష్,రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హన్మంతరావును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును ఆదివారం కొంపల్లి నివాసంల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను, మైనంపల్లి శాలువా తో ఘనంగా సన్మానించి, శుభాభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారా నికి వచ్చి, తన గెలుపుకు సహకరించిన మైనంపల్లి సహన్మంతరావుకు, ప్రచారంలో పాలుపంచుకున్న మల్కాజిగిరి నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు, మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులను ఆయనకు పరిచయం చేశారు. నవీన్ యాదవ్ తో కలిసి పలువురు నాయకులు, మహిళ

### నవీన్ యాదవ్‌కు, మల్కాజిగిరి నేతల ఘన స్వాగతం



నాయకురాళ్ళు శుభా కాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి వారు సెల్ఫీ ఫోటోలు దిగి సంబరపడ్డారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, మౌలాలి 138 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, జనరల్ సెక్రెటరీ వకీల్ సలీమ్, సీనియర్ నాయకులు హమీద్, వెంకటేష్, షేక్ జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు వినయ్ పటేల్ పుట్టిన రోజు వేడుకలు

▶▶ శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు

▶▶ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంచిన వినయ్ పటేల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు ఐనాల వినయ్ పటేల్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు వినయ్ పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజును పురస్కరించుకొని వినయ్ పటేల్ జిహెచ్ఎమ్‌సి పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. పుట్టిన రోజు సందర్భంగా హంగు ఆర్భాటం కాకుండా సమాజ హితం కోరుతు సేవా కార్యక్రమం నిర్వహించాలనే సంకల్పంతో నిత్యం కాలనీలను పరిశుభ్రంగా ఉంచ కార్మికులకు చీరలు పంపిణీ చేసినట్లు వినయ్ పటేల్ తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ నియోజకవర్గం, లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సాయి రామ్ నగర్ కాలనీలో రూ.38 లక్షల వ్యయంతో కొత్త సిసి రోడ్డును ఏర్పాటు చేశారు. పూర్తయిన రహదారిని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు జరగాలి అన్నదే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వం పనిచేస్తుందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.

కాలనీలోని రహదారులపై చెత్త వేయకుండా, నీటిని వృథా చేయకుండా ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలనీలకు ముఖ ద్వారాలు ఎంతో అవసరం

శ్రీ రామ్‌నగర్ కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవం సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃకాలనీలకు ముఖ ద్వారాలు ఎంతో అవసరమని కొత్తగా కాలనీకి వచ్చే వారికి ముఖ ద్వారం ఉండడంద్వారా సులువవుతుందని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్‌నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ ముఖ ద్వారాన్ని స్పూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం యస్. చల్మారెడ్డి, కాలనీ వాసులతో కలిసి కార్పోరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లారెడ్డి, భూపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సలహాదారులు రంగారెడ్డి, కృష్ణ, రాధాకృష్ణ, లక్ష్మినారాయణ, పుష్పాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, రాముగౌడ్, మాజీ సెక్రటరీ ఆర్.ఎల్ నాయక్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, హనుమంత్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి,శేఖర్, ధర్మేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సామనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సామనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆదివారం బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాలనీ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా వారు అరవింద్‌రెడ్డిని కోరారు.

కలిసిన వారిలో కాలనీ అధ్యక్షులు జానయ్యగౌడ్, కార్యదర్శి సతీష్‌చారి, కాలనీ సభ్యులు ప్రవీణ్, సిద్దయ్య, ఇంద్రారెడ్డి, భాస్కర్‌రావు, శ్రీనివాసులు, శంకర్, షమికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో శారీరక, మానసిక ప్రశాంతత

▶▶ మాలాధారణ భక్తులకు సతీష్‌కుమార్‌గౌడ్ సేవలు హర్షణీయం

▶▶ శ్రీ మల్లికార్జున భక్త సమాజం శివదీక్ష 2025 బ్రోచర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మిక చింతనతో శారీరక, మానసిక ప్రశాంతత చేకూరుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరిలో ఆద్యాత్మిక చింతన పెరగాలని మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి సూచించారు. శివతత్వం విశ్వవ్యాప్తం చేయడం కోసం శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శివ గురు స్వామి ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యలో రూపొందించిన శివదీక్ష 2025 బ్రోచర్‌ను ఆదివారం ఆమె భక్త సమాజం అధ్యక్షులు సతీష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో మలాధారణ భక్తులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను గురు స్వామి సతీష్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. సతీష్‌కుమార్ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

# రైల్వే స్టేషన్‌కు, ఆర్‌కె నగర్ పేరు పెట్టడం సంతోషం



## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రాధాకృష్ణనగర్ (ఆర్ కె నగర్) కాలనీ పేరును స్థానికంగా నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు పెట్టడం వల్ల ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని,ఇది ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆర్ కె నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరైనారు. తమ అభ్యర్థన మేరకు కాలనీ పేరును రైల్వే స్టేషన్ కు పెట్టించినందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యేను కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదా లు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్థానిక ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల తో సమన్వయం చేసుకుంటూ, కాలనీవాసుల ఆశయాలను నెరవేర్చే విధం గా ఆర్ కె నగర్ పేరును రైల్వే స్టేషన్‌కు పెట్ట డం జరిగిందన్నారు.ఇందులో కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల సహకారం ఎంతో ఉందన్నా రు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి పట్ల తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రధానంగా ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలు, ఏఓసీ అదనపు రోడ్లు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తానని చెప్పారు. త్రాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారానికి కొత్త రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, ఆర్ కె నగర్ కాలనీ పెద్దలు వడ్డీ సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఆర్కే నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సోమశేఖర్, కె.వీ.వి.ఎస్.ఎస్. గుప్తా, రాఘవేంద్ర, రవి కిరణ్, సాయినాథ్, సురేందర్, సుధాకర్, నయీమ్ ఖాన్, శివకుమార్, కృష్ణ, శ్యామ్, సుబ్బారావు, సోమేశ్వరరావు, అప్పారావు, సుబ్రహ్మణ్యం, ముత్యాలు రాజు, మోహన్ రావు, సీతారామన్, వెంకటేశ్వర్లు, రీఛార్డ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివగంగ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మాధవాస్ న్యూరో క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్ లోని శివగంగా కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలనీ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, శ్రీనివాస్, అజయ్‌కుమార్ సహకారంతో కొనసాగింది. ప్రఖ్యాత నరాల వైద్య నిపుణులు డా. హేమంత్ కలకుంత్ల, డా. కీర్తి, వైద్య బృందం కాలనీ ప్రజలకు నరాల సంబంధిత సమస్యలపై ప్రత్యేక పరీక్షలు, సలహాలు అందించారు. తలనొప్పులు, మెడ నొప్పులు, నడుము నొప్పి, మైగ్రేన్, వణుకులు, నరాల బలహీనత వంటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి రాకేష్, నాగరాజు, నరేందర్, విగ్నేష్, కుమార్ పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో... గుర్నాధం చెరువు శుభ్రత

## పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాధం చెరువు పరిసర ప్రాంతాల్లో, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో రవ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి చెరువు చుట్టు ఉన్న వ్యర్థాలను, ముళ్ళకంపలు తొలగించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ%% గుర్నాధం చెరువు చుట్టూ ఉన్న చెత్త, ముళ్ళకంపలు తొలగించేందుకు కాలనీవాసులు, యువత ముందుకు రావడం చాలా ప్రశంసనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల సంరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తోందని గుర్తుచేస్తూ, మన కాలనీలలోని చెరువులను కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.చెరువులు కనుమరుగైపోవడానికి ప్రధాన కారణం స్థానికుల నిర్లక్ష్యం అని, "అది మన చెరువు కాదు" అనే భావనను మార్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు మన జీవిత వ్యవస్థలో ఒక భాగమని భావించినప్పుడు వాటిని రక్షించుకునే పరిస్థితి ఏర్పడుతుందని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులు, గుర్నాధం చెరువు పరిసర కాలనీల వాసులు, వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# అలరించి సినీ గ్రాండ్ మ్యూజికల్ నైట్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : కాకినాడ మ్యూజిక్ గ్రూప్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు జిఎస్ జె కుమార్ నిర్వహణలో సినీ గ్రాండ్ మ్యూజికల్ నైట్ సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, సాహితీవేత్త డా. వోలేటి పార్వతీశం, ప్రముఖ రచయిత, ప్రధాన కార్యదర్శి శ్రీదత్త సాంస్కృతిక సంస్థ కామరాజుగడ్డ వాసవదత్త రమణ మాజీ సీనియర్ సైంటిస్ట్ , నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఇస్రో) ఎం. సదాదివ రావు, పార్ధ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పివిఎస్ఎన్ రాజు, కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజీ డాక్టర్. పి. విక్రాంత్ రెడ్డి, న్యూక్లియర్ శాస్త్రవేత్త విశ్వనాథ్ మద్దిపట్ల, ప్రముఖ నటుడు వడ్లమాని విజ్జి బాబు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ వి . శ్రీకుమార్, కహత్రియ సేవా సమితి ప్రధాన కార్యదర్శి డా.కలిదిండి రఘురామరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాకినాడ మ్యూజిక్ గ్రూప్ నిర్వహణలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. వర్ధమాన గాయకులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు ప్రముఖ గాయకుడు జిఎస్ జె రాజు నిర్వహణలో గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. అనంతరం గాయనీ, గాయకులకు డివి రాజు ఎక్స్ లేన్సి అవార్డులను ప్రధానం చేశారు.

# హైదరాబాద్‌లో కొత్త భవనంతో ఐసిఎఐ మౌలిక వసతుల విస్తరణకు మరో ముందడుగు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వృత్తి రంగం అభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో సభ్యులు, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు దేశవ్యాప్తంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్న ఐసిఎఐ హైదరాబాద్ బ్రాంచ్ కొత్త భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ఐసిఎఐ అధ్యక్షుడు సిఏ. చరణ్‌జోత్ సింగ్ నందా, ఉపాధ్యక్షుడు సిఏ. ప్రసన్న కుమార్ డి, సెంట్రల్ , రీజినల్ కౌన్సిల్ సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్ మేనేజ్‌మెంట్ కమిటీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిఎఐ అధ్యక్షులు సిఏ. చరణ్‌జోత్ సింగ్ నందా మాట్లాడుతూ సంస్థ యొక్క అవస్థాపన బలోపేతం, వృత్తి ప్రామాణికతను పెంపొందించాలనే ఐసిఎఐ సంకల్పానికి కేంద్రబిందువుగా నిలుస్తోంది అని అన్నారు. కొత్త బ్రాంచ్ భవనాలు శిక్షణ, జ్ఞాన వేదికలు విద్యార్థుల అభివృద్ధికి కేంద్రాలుగా పని చేస్తాయి. ఇవి భవిష్యత్ ఛార్టర్డ్ అకౌంటెంట్ల తరం కోసం శక్తివంతమైన పునాది అవుతాయన్నారు. ఐసిఎఐ ఉపాధ్యక్షులు సిఏ. ప్రసన్న మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఆధునిక, సాంకేతికత ఆధారిత సులభప్రాప్యత కలిగిన అవస్థాపనపై ఐసిఎఐ నిరంతరం పెట్టుబడి పెడుతుందన్నారు. రాబోయే హైదరాబాద్ బ్రాంచ్, సభ్యులకు విద్యార్థులకు ఉన్నత నాణ్యతా సేవలను అందించడానికి మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది అని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ ఛైర్మన్ సిఏ. దయానీవాస్ శర్మ మాట్లాడతూ .. "కొత్త అవస్థాపన నిర్మాణం మా బ్రాంచ్‌కి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని అన్నారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాలు పెరుగుతున్న అవసరాలను తీర్చుడానికి పరిపూర్ణంగా లేవు. కొత్త భవనం బ్రాంచ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి కావలసిన విస్తృత స్థలం, సౌకర్యాలు మరియు వృత్తి కార్యక్రమాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది అని అన్నారు. వైస్-ఛైర్మన్ సిఏ. ముప్పాల శ్రీధర్ మాట్లాడుతూ .. రాబోయే కొత్త భవనం విద్యార్థులకు ఎంతో మేలును కలిగిస్తుంది అని అన్నారు. సిఏ విద్యార్థుల మారుతున్న అకడమిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ అవస్థాపన ప్రతిపాదన జాగ్రత్తగా రూపొందించబడింది అని అన్నారు. ఈ సౌకర్యంలో అత్యాధునిక తరగతి గదులు, సమకాలీన అధ్యయన వనరులు, అభ్యాసానికి అనుకూల వాతావరణం ఉంటాయి. ఇది విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని మాత్రమే కాదు, వారి వృత్తి ఆశయాలను కూడా స్ఫూర్తి అన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# రాబోయే ఉద్యోగ నియామకాల్లో టైపిస్టు, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచి భర్తీ చేయాలి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభు త్వం చేపట్టనున్న ఉద్యోగ నియామకాల్లో టైపిస్టు, స్టెనోగ్రాఫర్ పోస్టులను పెంచి భర్తీ చేయాలని తెలంగాణ రికగ్నైస్డ్ టైప్ రైటింగ్ షర్ట్ హ్యాండ్ అండ్ కంప్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో ఆదివా రం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. గత పదిహేనుళ్లుగా టైపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టుల భర్తీలో టెక్నాలజీ పేరుతో తీవ్ర జాప్యం జరిగిందని, దానివల్ల టైప్ రైటింగ్, షార్ట్ హాండ్ పై ఆధారపడ్డ నిరు ద్యోగులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఉద్యోగ నియామకాల్లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్, కోర్టు లు నిర్వహిస్తున్న తరహాలో టైపురైటింగ్, షార్ట్ హాండ్ కు ప్రాధాన్యత కలిపిస్తూ అదన పు అర్హతగా చేర్చి, నియామకాలు చేపట్టా లని, తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి పరి ష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ బీ టీఈటీ (%ాదీుజు%) నిర్వహించిన టైప్ రైటింగ్, షార్ట్ హాండ్ పరీక్షలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులమీదుగా ధృవీకరణ పత్రాలు, ప్రైజ్ మనీ అందజేశారు. ఇందు లో ర్యాంకులు పొందిన విద్యార్థులు గడ్డం స్రవంతి (టైప్ రైటింగ్ ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ స్టేట్ థర్డ్ ర్యాంక్), గడ్డం రశ్మిత (షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ ఇంటర్మీడియట్ గ్రేడ్ స్టేట్ ఫస్ట్ ర్యాం క్), నూలనందిని (షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ ఇంట ర్మీడియట్ స్టేట్ సెకండ్ ర్యాంక్), హీన (షార్ట్ హ్యాండ్ ఇంగ్లీష్ 80 స్పీడ్, స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ఇంగ్లీష్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటే శం, ఫణి, శశిధర్, వివేక్, రామారావు, రామే శ్వరాచారి, చంద్రయ్య, రాంప్రసాద్, అశోక్, వై.రాజేశ్వర్, పద్మ, నాగశ్రీ, రాధ, సత్యం, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ సీనియర్ నాయకురాలు ప్రసన్న ఆకస్మిత మృతి



ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. బీజేపీ పార్టీ సీనియర్ నాయకురాలు, ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రసన్న ఆదివారం ఉదయం గుండెపోటు రావడంతో ఏజీకాలనీ దగ్గరలోని తన ఇంటిలో ఆకస్మితంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసన్న పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి కుటుంబసభ్యులను పరమార్శించారు. అనంతరం ఈఎస్ఐ లోని హిందు స్మశాన వాటికలో కుటంబసభ్యులు అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.

# అంగరంగ వైభవంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 30 : హరిహర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారగాని శ్రీనివాసరావు నిర్వహణలో సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని సీతారామ చంద్రులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం సీతారామచంద్ర స్వయంగా రవీంద్ర భారతిలో కొలువుదినట్టుందని పేర్కొన్నారు. మారగాని శ్రీనివాసరావు అరుదైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు తెలంగాణ ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. బద్ర చలం ప్రధాన పంతులు స్థల సాయి నిర్వహణలో భద్రాచల రాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

# సిద్ధి వినాయకుడి సేవలో ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం రేజింతల్ సిద్ధి వినాయక దేవస్థానం ఆలయంలో ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సమేతంగా హాజరై స్వామి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త సతీమణి, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, కొడుకు సాయి కిరణ్ ,కోడలు శర్వారీ, చిన్న కొడుకు సాయి తేజ, బంధువులు బాచా సతీష్ ,ఉదయశ్రీ, సవిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టంపై కేంద్రం స్పందన - డిసెంబర్ 8న కీలక సమావేశం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేంద్ర న్యాయ మరియు న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌ను ఆదివారం డా. జనార్ధన్ గౌడ్ సుంకరి, తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్%-%చైర్మన్ కె. సునీల్ గౌడ్, టీ.హెచ్.సి.సి.ఏ కమిటీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయవాదులు సమస్య ల పై రూపొందించిన వినతి పత్రాన్ని మంత్రి కీ అందజేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్, న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సదుపాయాలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ కూడా సానుకూలంగా స్పందించి, ఈ విషయంపై డిసెంబర్ 8, 2025న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ మన్నన్ కుమార్ మిశ్రాతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన ముఖ్య నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని వెల్లడించారు.






మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు నివా సానికి వచ్చిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఫరూక్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు హమీద్, వెంకటేష్, షకీల్ లు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

**–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

## ‘శత’వసంతంలోకి ‘కొత్తనాగనాథం!’



: విద్యావేత్త , ఆధ్యాత్మికవేత్త కొత్త నాగనాథం 100వ పుట్టినరోజును ఆయన స్థాపించిన కొత్త ఎల్లయ్య మెమోరియల్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు.స్కూల్ ఫ్యాకల్టీ, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

# అన్నదానం




టిఆర్ఎస్ నాయకుడు అలీ భాయ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో జరిగింది.ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ , బీ ఆర్ ఎస్ నేత ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్ సీనియర్ నాయకుడు పోస్టర్ శ్రీనివాస్ తదితరులు: **ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

## సంచార జాతులు, నిరాశ్రయులకు దుస్తులు, ఔషధాలు పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాత్ల మీద జీవనం సాగిస్తున్న సంచార జాతులు, నిరాశ్రయులను గుర్తించి దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసి, వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఔషధాలను అందించి, ప్రమాదాలు బారిన పడిన వారికి ప్రధమ చికిత్సను అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.